279) లలిత/ఆనందభైరవి

ప|| హరి నీమయమే అంతాను|అరసి నీకు శరణని యెదను||

చ|| యెదుట నెవ్వరిక నేమాటాడిన|అది నీ ఘన నామాంకితమే|
అదివో సకలశబ్దాఖ్యుడవని నిన్ను|పొదలి చదువులు పొగడిగాన||

చ|| యెవ్వరి బొగడని యెక్కడనుండిన|నివ్వటిల్ల నది నీరూపే|

****************************************************************************************



****************************************************************************************

నెవ్వదీర నిదెనిను విశ్వరూపు-|డెవ్వల ననిశ్రుతులెంచీ గాన||

చ|| భావన యిది నీబ్రహ్మాత్మకమే|శ్రీవేంకటేశ నాచింత యిదే|
ఆవల నిను సర్వాంతర్యామని|దేవ శాస్త్రములు తెలిపీ గాన||